17 వ
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
సోమవారం,6 మే 2024


## వాసంశెట్టి సుభాష్‌కు శాలివాహన కుమ్మరి కులస్తుల సన్మానం

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** శాలివాహన కుమ్మరి కులస్తులఆధ్వర్యంలోఆదివారం రామచంద్రాపురం నియోజకవర్గంలో ఉన్నటువంటి కే.గంగవరం మండలం, రామచంద్రాపురం మండలం, రామచంద్రాపురం పట్టణం కుమ్మరి కులస్తులందరూ ప్రముఖ న్యాయవాది కోటిపల్లి లోవరాజు నివాసం వద్ద ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి ఉమ్మడి కూటమి అభ్యర్థి సుభాష్‌కి వారి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రామచంద్రపురం మండల ప్రెసిడెంట్ మాగాపు శ్రీనివాసరావు, మండల సెక్రెటరీ ఏడిద వీరబాబు మరియు సంఘానికి సంబంధించిన సభ్యులు, కే.గంగవరం మండల ప్రెసిడెంట్ ఏడిద నాగరాజు, మండల సెక్రెటరీ కోటిపల్లి వెంకట సుబ్రహ్మణ్య ఈశ్వరరావు మరియు సంఘ సభ్యులు మరియు ప్రముఖ న్యాయవాది కోటిపల్లి లోవరాజు, వారి సోదరులు మరియు కుటుంబ సభ్యులు శాలివాహన కుమ్మరి కుల సభ్యులందరూ కూడా కలసి వాసంశెట్టి సుభాష్‌కి పుష్ప గుచ్ఛం ఇచ్చి పూలదండలు వేసి. సాలువా కప్పి మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆత్మీయ సన్మాన సందర్భంగా కుల సంఘం పెద్దలు రామచంద్రాపురం నుండి కొప్పుల సూర్యనారాయణ, కే.గంగవరం మండలం కుందూరు గ్రామం నుండి పామర్తి నారాయణమూర్తి, దొంగ శ్రీధర్, వల్లి సూరిబాబు పాల్గొన్నారు.



# రాజ్యాంగ హక్కులను
# తుంగలో తొక్కుతున్నారు



రంపచోడవరం,మేజర్‌న్యూస్ : బిజెపి పొత్తు తొత్తు పార్టీలను ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని భారత రాజ్యాంగ హక్కుల వేదిక రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాధీశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం రంపచోడవరం భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక సమావేశం సిపిఐ జిల్లా నాయకులు మట్ల వాణిశ్రీ అధ్యక్షతన జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి మరియు భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రిశ్వరరావు, ఎమ్మెల్సీ జిల్లా వెంకటేశ్వరరావు రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సింహాద్రి ఝాన్సీ, రాష్ట్ర హక్కుల పరిరక్షణ కమిటీ కన్వీనర్ కె.విజయ రావు, ఏఐఏడబ్ల్యూఒ జాతీయ కార్యదర్శి బి.వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వడ్డే శోభనాద్రిశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన స్వేచ్ఛ స్వతంత్రాలు పౌర హక్కులు మత స్వతంత్రం వంటి వాటిని కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కుతుందని అటువంటి కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రంలోని టిడిపి, జనసేన పార్టీలు ప్రత్యక్షంగా, అధికార వైసిపి పరోక్షంగాను తొత్తులుగా వ్యవహరిస్తు నరేంద్ర మోడీకి ఊడిగం చేస్తున్నాయని అన్నారు. మోడ ప్రభుత్వంపార్లమెంట్లో సీసీఏ వంటి దుర్మార్గమైన చట్టాలను ప్రవేశపడితేవాటికి టిడిపి, వైసిపి ఎంపీలు వత్తాసు పలుకుతున్నారని, ముఖ్యంగా అటవీ ప్రాంతాలను సహజ సంపదలను ఖనిజాలను అంబానీ అదాని లకు కట్టబెట్టేందుకు చూస్తున్న బిజెపి ప్రభుత్వానికి మద్దతుగా ఉన్న టిడిపి, వైసిపి, జనసేన మూడు పార్టీల్లో ఏ పార్టీకి ఓటు వేసిన అది బిజెపి పార్టీకే చెందుతుందని కనుక ప్రజలు ఆలోచించి ఈసారి ఇండియా కూటమి బలపరిచిన అరకు పార్లమెంట్ అభ్యర్థి పాచిపెంట అప్పలనర్స, రంపచోడవరం అసెంబ్లీ అభ్యర్థి లోత రామారావుకు ఓటు వేసి గెలిపించాలని, అలా గెలిపిస్తే ఆదివాసీల కోసం పోరాడే నాయకులు అసెంబ్లీ పార్లమెంటులో ఉంటారని, ఇటువంటి ప్రజా వ్యతిరేక చట్టాలు అమలు కాకుండా వారు పోరాటాలు చేస్తారని అన్నారు. రాజ్యాంగంలో గిరిజన ప్రాంతాన్ని కల్పించిన షెడ్యూల్ ఐదు ప్రకారం అటవీ ప్రాంతంలోని గిరిజనులను అడవుల నుండి పంపించే హక్కు ఎవరికీ లేదని అంతేకాక వారు తరతరాలుగా సాగు చేసుకుంటున్నా అటవీ భూములు ఇతర భూములకు పట్టాలను అందించాల్సి ఉండగా అధికారులు వాటిని అమలు చేయడం లేదని అన్నారు. వీటిని అమలు చేయకపోగా అటవీ హక్కుల చట్టం 1980 సవరణ చేస్తూ కేంద్ర ప్రభుత్వం అటవీ ప్రాంతంలోని ఆదివాసీలను ఖాళీ చేయించాలని ప్రయత్నాలు చేసిందని ఆయన గుర్తు చేశారు. తన తండ్రి లాగానే తను కూడా పరిపాలన అందిస్తానని ప్రజలకు చెప్పి అధికారంలోకి వచ్చి గడిచిన ఐదు సంవత్సరాలలో అభివృద్ధిని పక్కనపెట్టి సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి అప్పులపాలు చేశారని అన్నారు.అనంతరం ఎమ్మెల్సీ ఎల్లా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 77ఏళ్ల పరిపాలనలో ఇంకా అడవి బతుకులు ఆదివాసీల బతుకులు అద్వానంగానే ఉన్నాయని దీనికి పాలకులే బాధ్యత వహించాలని అన్నారు. ఆదివాసి ప్రాంతాల్లోని గిరిజనులకు ఈమాత్రమైన హక్కులు వచ్చాయంటే దానికి కారణం వామపక్ష పార్టీలు, అల్లూరి సీతారామరాజు వంటి వారి కృషి వల్లనే 1/70చట్టం, జీవో నెంబర్ 3పీసా చట్టం అటవీ హక్కుల సంరక్షణ చట్టం ఉపాధి హామీ చట్టం 2004, అప్పుడు యూపీఏ ప్రభుత్వంలో అటవీ హక్కుల చట్టం వంటివి వచ్చాయని గుర్తు చేశారు. అటవీ భూములను అటవీ హక్కుల చట్టంలోకి చేరిస్తే అటవీ భూములు అటవీ యాత్ర భూములుగా మారుస్తారని దీనివల్ల వీటిని అంబానీ ఆదాని వంటి వారికి కట్టబెట్టేందుకు మోడీ ప్రభుత్వం 2023లో అటవీ హక్కుల సంరక్షణ చట్టాన్ని తీసుకుని వచ్చిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో జీవో నెంబర్ 3ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అటవీ హక్కుల చట్టాలు వంటివి నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నాలు చేస్తుంటే వారికి వత్తాసుగా టిడిపి వైసిపి జనసేన పార్టీలు మద్దతును అటువంటి పార్టీలను మరలా గెలిపిస్తే రానున్న కాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకుగురవ్వాల్సి వస్తుందని ఆయన అన్నారు. రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సింహాద్రి ఝాన్సీ మాట్లాడుతూ ఈ దేశంలోనే విలువైన సంపదనంతటిని పెద్ద పెద్ద బహుళ జాతి కంపెనీలకు అప్పజెప్పి వాళ్ల వద్ద పనిచేయడానికి వలస కూలీలుగా గిరిజనులను, దళితులను, మహిళలను మార్చేందుకు పెద్ద కుట్ర చేస్తున్నారని ఆమె అన్నారు. అడవులను గిరిజన హక్కులను హరింపచేసే ఎన్‌డిఏ కూటమిని రానున్న ఎన్నికలలో ఓడించి ప్రజలు వారికి సరైన బుద్ధి చెప్పాలని, ఇండియా కూటమిఅభ్యర్థులనుఅధికమెజారిటీతోగెలిపించాలని పిలుపుని చ్చారు.ఈకార్యక్రమంలో మాజీ ఐఏఎస్ అధికారి మండల బండ్ల శ్రీనివాస్, మనోహరమ్మ, ఏడబ్ల్యువి రాష్ట్రకార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, రంపచోడవరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కా బాలు, కొండమదులు సర్పంచ్ విజయ, వివిధ ప్రజా సంఘాలు, మైనార్టీ మత పెద్దలు, ఇండియా కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జనం..జనం..ప్రభంజనం

జనసేనాని పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారానికి తునిలో పోటేత్తిన ప్రజానీకం ..
తుని ఎండనూ లేక్కచేయని జనం
జనసేనాని పవన్‌కి తుని ఇన్‌చార్జ్ మధువీరేష్ ఘనస్వాగతం అన్నిచోట్ల జననీరాజనం
మధు వీరేష్ ఆతిధ్యానికి పొంగి పోయిన వేల మంది జనసైనికులు , అభిమానులు
ఉదయం టిఫిన్ ,మధ్యాహ్నం మాసాహర భోజనం
అడుగడుగునా మంచినీళ్లు అదిరిని ఏర్పాట్లు ..
తుని మంత్రి అవినీతిపై దుమారం..తునిలో కూటమి జెండా ఎగరడం ఖాయం





తుని సభలో ముద్రగడ కుమార్తె...

**తుని,మేజర్‌న్యూస్:**జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదివారం తుని నియోజకవర్గంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి జనం ప్రభంజనం లా తరలి వచ్చారు. ముఖ్యంగా తుని కొంచెం కూటమికి వ్యతిరేకంగా ఉంది అన్నా పరిస్థితులు పూర్తిగా పోయి..ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి... గడచిన పది ఏళ్లలో నియోజకవర్గంలో ఈస్థాయిలో తెలుగుదేశం పార్టీకి జనం రాలేదని ..ఉప్పెన లా జనం..జనం తరలి రావడం గొప్ప విశేషం తునిలో గెలుపుకు సంకేతం అనిరాజకీయ విశ్లేషకులు తేల్చిచేబుతున్నారు..దీన్నిబట్టిచూస్తేతుని నియోజక`వర్గంలో మంత్రి దాడిశెట్టి రాజా ఒకటి ఖాయంగా కనిపిస్తుంది. గాజు గ్లాసు ,సైకిల్ సునామీ సృష్టించడం ఖాయమని ఢంకా బజాయిస్తున్నారు. జనసేనాని పవన్ మాట్లాడుతూ మంత్రి అవినీతి ,ఇసుక మట్టి దోపిడీ పై విరుచుకు పడ్డారు..అనేక హామీలు యువతకు ,మహిళా లకు ఇచ్చారు.జనసేన తుని ఇన్ చార్జ్ మధు వీరేష్ కృషి అద్వితీయంగా చేబుతున్నారు.జనసేనాని పవన్ సైతం మధు వీరేష్ కి సభాముఖంగా మెచ్చు కోవడం ఆయన అనుచరులకు ,జనసైనికులకు ,వీరమహిళలకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది.నేటి నుంచి మరింత పటిష్ట వంతంగా పనిచేయడానికి వీరు నడుం బిగించారు..

## టిడిపి పార్టీ ఎటపాక మండలం నుండి కూనవరం మండలం సరిహద్దుల వరకు భారీ ర్యాలీ

**కూనవరం,మేజర్‌న్యూస్ :** ఎటపాక మండలం నుండి టిడిపి అభ్యర్థి విజయాన్ని ఆశిస్తూ టిడిపి శ్రేణులు భారీ సంఖ్యలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వందలాది మది కార్యకర్తలు మిరియాల శిరీష విజయాన్ని కాంక్షిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో కార్యకర్తలో పాల్గొన్నారు.



## బ్రాహ్మణుల చూపు వైసీపీ వైపు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** బ్రాహ్మణ సామాజికవర్గం రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ వైపు మొగ్గు చూపుతోందని ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ద్రోణంరాజు రవికుమార్ తెలిపారు. చంద్రబాబు ఐదేళ్ల హయంలో బ్రాహ్మణుల సంక్షేమం కోసం రూ.250 ఓట్లు వెచ్చిస్తే ముఖ్యమంత్రి జగన్ రూ.874 కోట్లు ఇచ్చారని తెలిపారు. ఆదివారం కాకినాడ రూరల్ రమణయ్యపేటలోని వైసీపీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే కరణాల వ్యవస్థను రద్దుచేసి బ్రాహ్మణున్ని రోడ్డుపాలు చేసిందని ఆరోపించారు. బ్రాహ్మణ కార్పొరేషన్ చంద్రబాబు ఏర్పాటు చేసినప్పటికీ సరైన నిధులు ఇవ్వలేదని ఆరోపించారు. సర్వేజనా సుఖినోభవంతు అని దీవించే బ్రాహ్మణులు అందరి క్షేమం కోరతారని అలాంటివారి సంక్షేమం చూసే పాలకులు బాగుండాలని దీవిస్తారని తెలిపారు. కూటమి ప్రభుత్వం బ్రాహ్మణుల కోసం ఏం చేస్తారో చెప్పలేదు అన్నారు. ముఖ్యంగా చంద్రబాబు బ్రాహ్మణులకు ఒక్క అసెంబ్లీ టికెట్ కూడా ఇవ్వలేదని ఆరోపించారు. 2014, 2019లో జగన్ ముగ్గురు బ్రాహ్మణులకు అసెంబ్లీ టికెట్లతోపాటు రెండు ఎమ్మెల్సీ, రాజ్యసభ స్థానాలు ఇచ్చారని తెలిపారు. ఈ ఎన్నికలలో కూడా కోన రఘుపతికి మూడోసారి టికెట్ ఇవ్వడం జరిగింది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బ్రాహ్మణులు చైతన్యవంతం అయ్యి వైసీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తేవాలని రవికుమార్ కోరారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 50 ఏళ్ళు దాటిన పురోహితులు, ప్రైవేట్ ఆలయాల్లో పనిచేసే అర్చకులకు పింఛన్లు ఇవ్వడంతో పాటు పౌరోహిత్యాన్ని కులవృత్తిగా గుర్తిస్తుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ సంఘాల నాయకులు పి.సోమ సుందరం, కనకదుర్గ, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌కు మద్దతుగా హీరో సాయిధరమ్ తేజ్ ఎన్నికల ప్రచారం



**గొల్లప్రోలు, మేజర్‌న్యూస్ :** పిఠాపురంలో జనసేనాని పవన్ కళ్యాణ్ కు మద్దతుగా ఆయన మేనల్లుడు హీరో సాయి ధరమ్ తేజ్ ఎన్నికల ప్రచారం ఆదివారం నిర్వహించారు. పిఠాపురానికి తాను మామకు అల్లుడిగా రాలేదని, ఓ సేనానికి సైనికుడిలా వచ్చానన్నారు. ఇక్కడికి తరలివచ్చిన జనాన్ని చూస్తుంటే ఎన్నికల ప్రచారంలా లేదని, విజయభేరిలా ఉందన్నారు. అధికారంలో లేకుండానే పవన్ దశాబ్దకాలం మీ కోసం నిలబడ్డారని, ఆయన్ను గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో జనసేననాయకులు, బీజేపీ నాయకులు, టీడీపీ నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో జరిగే సిపిఎం బహిరంగ సభ

-జయప్రదం చేయాలంటూ విస్తృత ప్రచారం
-హాజరుకానున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** ఈనెల 6సోమవారంసాయంత్రం4 గం.కుమ ండల కేంద్రమై నరాజ వొమ్మంగి నూకాలమ్మ తల్లి గుడి వద్ద సిపిఎం ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు సిపిఎం మండల నాయకులు కోండ్ల సూరిబాబు, కుంజం జగన్నాధం తదితరులు తెలిపారు.ఈ సందర్భంగాబహిరంగ సభ విజయవ ంతం చేయాలంటూ సిపిఎం నాయకులు మండలంలో ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు..సిపిఎం నాయకులు మాట్లాడుతూ, ఏజెన్సీ సమగ్రాభివృద్ధికై సిపిఎం కట్టుబడి ఉందని, అరకు పార్లమెంట్ అభ్యర్థి పాచిపెంట అప్పలనర్స అలాగే రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి లోతా రామారావు లను గెలిపించాలని ప్రజలను కోరుతున్నామన్నారు. కాంగ్రెస్, సిపిఐ ఇండియా కూటమి, సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా, ఆదివాసీ సంఘాలు బలపరుస్తున్న సిపిఎం అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ సోమవారం సాయంత్రం జరిగే బహిరంగ సభను ప్రజలు యావన్మందీ జయప్రదం చేయాలని కోరడమైనది అన్నారు.సభా ప్రాంగణం వద్ద ముందుగా ప్రజానాట్యమండలి కళాకారులు ఆటపాటలతో అలరించనున్నట్లు సిపిఎం నాయకులు తెలిపారు.

## మీ ఆడ బిడ్డనై వచ్చా ఆశీర్వదించండి

- రంపచోడవరం గడ్డపై ఎగిరేది టీడీపీ జెండానే
- టీడీపీ అభ్యర్థి మిరియాల శిరీష



**ఎటపాక,మేజర్‌న్యూస్ :** మీఆడ బిడ్డనే వచ్చాననినన్ను ఆశీర్వదించి గెలిపించ వలసిందిగా రంపచోడవరం నియోజవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి ఓటర్లను అభ్యర్థించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం లోని పలు గ్రామాల్లో టీడీపీ మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి పర్యటించారు. అందులో భాగంగా ఎటపాక గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు పాటి చలపతి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాని నిర్వహించడం జరిగింది. టీడీపీ అభ్యర్థి శిరీష దేవికి టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజలు పూలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రంపచోడవరం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిరీష దేవి మాట్లాడుతూ వైసీపీ పార్టీ నవరత్నాలు అంటూ నవ మోసాలు చేస్తూ రాష్ట్ర ప్రజలపై పెనుభారం మోపిందని, అలాంటి ప్రభుత్వాన్ని తరిమికొట్టాలి అని, మీ ఆడ బిడ్డనై వచ్చాను అని ఒక్కసారి అవకాశం ఇవ్వండి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని,సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఎటపాక వైస్ ఎంపిపి దొంతు మంగేశ్వరావు, టీడీపీ నాయకులు కిలారి వెంకటేశ్వర్లు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, మాజీ వైస్ ఎంపిపి రావి మాధవరావు, టీడీపీ నాయకులు నాలజాల శ్రీకాంత్, 269 బూత్ ఇన్చార్జి దుద్దుకూరు రాము, 270 బూత్ ఇంచార్జ్ పాటి దామోదర్‌రావు, డివిజన్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి డివిజన్ పాటి సంపత్, తొమ్మిదవ వార్డ్ మెంబర్ అలవాల వెంకటరావు, ఐటిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ సరిహద్దు వెంకన్న, బండారిపల్లి హరినాథ్ బాబు, దాడి రామకృష్ణ, దాడి ప్రవీణ్, కోతూర్తి శ్రీకాంత్, కొతూర్తి కోటయ్య, లంక హరీష్, పాలడుగు నవీన్, చిర్రా వెంకటేశ్వర్లు, చిర్ర వీరబాబు, సిలివేరు ఆంజనేయులు, కొల్లూరి శ్రీను, సద్దెనపు సత్యనారాయణ, బంటు వెంకన్న,రాసాల చంటి, సెగ్గం బాబురావు, రాసాల మధుబాబు, చింతకాయల వెంకటేశ్వర్లు, సిర్ర గంగరాజు, సిర్రా రాము, సిర్ర వీరబాబు, చింతకాయల సత్యనారాయణ, చింతకాయల మోహన్‌రావు, శ్రీదేవి సీను, సిలువేరు ప్రసాద్, సిలివేరి శ్రీరామ్మూర్తి, పోతునురి నాగరాజు, పోతునురి రమేష్ తదితరులు పాల్గొన్నారు.


**Format C-1**

**(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)**
**DECLARATION ABOUT CRIMINAL CASES**

**(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of india & Anr.)**

Name and address of candidate : **TANGELLA UDAY SRINIVAS, D.No. 2-3-14, GEORGE STREET, PITHAPURAM - 533450, KAKINADA DIST (Andhra Pradesh)**

Name of Political Party : **JANASENA PARTY**

Name of Election : **GENERAL ELECTION 2024 (APLA)**

Name of Constituency : **06-KAKINADA PARLIAMENT CONSTITUENCY**

**I, TANGELLA UDAY SRINIVAS** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

**XI. Name of the Parliamentary Constituency - 6-Kakinada Parliamentary Constituency**
**Name of the Candidate - Tangella Uday Srinivas**

| S.No. | | |
|---|---|---|
| 1 | Criminal antecedents | |
| | a. Nature of Offences<br>b. Case Number<br>c. Name of Court<br>d. Whether Charges are framed or not (Yes or No)<br>e. date of conviction if any<br>f. Details of punishment under-gone, if any<br>g. Any other information required to be given. | 1. Sec 406 of IPC Alleged dispute between franchise and landlord<br>**F.I.R. No - 0163/2023,** Gomithin Nagar PS, Lucknow, Uttar Pradesh<br><br>Framing of charges and pendency of case not known |
| 2 | The reasons for the selection of the candiadate section shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and more "winniability" at the polls (not more than 100 words) | |
| 3 | Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words) | |

**Sd/- TANGELLA UDAY SRINIVAS**
**JANASENA PARTY**
**06 - KAKINADA PARLIAMENT CONSTITUENCY**

## సంక్షేమ పథకాల కొనసాగించాలంటే ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయండి -అలమండ



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగించాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేయాలని అలమండ నాగేంద్ర కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన పట్టణంలోని ఆరో వార్డులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అలమండ మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలన కావాలంటే వైకాపాన్ని గెలిపించాలన్నారు. వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రంలో ప్రతి కుటుంబం సంక్షేమ ఫలాలను అందుకుందన్నారు. తమ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి పార్లమెంటరీ అభ్యర్థిగా చలమలశెట్టి సునీల్ ను, శాసనసభ్యునిగా వరుపుల సుబ్బారావును అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

## ప్రతి నిర్వాసితుడికి న్యాయం చేస్తాం..



**కూనవరం, మేజర్ న్యూస్ :** కూనవరం మండలంలోని గండి కొత్తగూడెం,పల్లూరు, అయ్యవారిగూడెం, కొండాయిగూడెం గ్రామాల్లోవేరు వేరు చోట్ల సీపీఎం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.నిర్వసితుల పక్షాన మొదటి నుండి పోరాడేది సీపీఎం పార్టీనే అని అన్నారు. నిర్వసితుల కోసం 400 కిలో మీటర్లు పాద యాత్ర చేసిన ఘనత సీపీఎం పార్టీదే అని గుర్తు చేసారు. మండలంలో అభివృద్ధి జరగాలంటే సీపీఎం పార్టీ గెలిపించాలని అన్నారు.అందుకే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సుత్తి, కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లోజిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు, తెలంగాణ సీపీఎం నాయకులు కారం. పుల్లయ్య, పాయం సత్యనారాయణ, ఎంపీటీసీ అమ్మాజి, సర్పంచి నాగమణి మండల కార్యదర్శి సీతారామయ్య, కాంగ్రెస్ మండల నాయకులు శ్రీమంతుల వెంకటరమణ, ఎంపీటీసీ జయసుధ, ఆవుల ఉపేంద్ర, మురళి, కర్నాటి శ్రీనివాసరావు, బాబు తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక హెూదా, విభజన హామీలపై మోడీ ప్రకటన చేయాలి

### -వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టి.కె.విశ్వేశ్వర రెడ్డి డిమాండ్



**రాజమహేంద్రవరం, మేజర్న్యూస్ :** ఎన్డీఏ కూటమి ఎన్నికల ప్రచార సభకు సోమవారం రాజమహేంద్రవరం విచ్చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇచ్చిన ప్రత్యేక హెూదా, విభజన హామీల అమలపై ప్రకటన చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీ.కే. విశ్వేశ్వర రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీ.కే. మాట్లాడుతూఅమరావతిలో రాజధాని నిర్మాణం శంకుస్థాపనకు విచ్చేసిన మోడీ చెంబుడు నీళ్లు, పిడికెడు మట్టి ఇచ్చి వెళ్లారు తప్ప, రాజధాని నిర్మాణానికి ఏమాత్రం సహకరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు తిరుపతి వెంకటేశ్వర స్వామి సాక్షిగా అద్భుతమైన రాజధాని నిర్మిస్తామని హామీ ఇచ్చిన మోడీఎందుకురాజధాని నిర్మించలేదని నిలదీశారు. మోదీకి రాముడుపై తప్ప, వెంకటేశరవర స్వామిపై భక్తి లేదా అని ప్రశ్నించారు.విభజనహామీలలో భాగంగా అనేక కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఏర్పాటు, విశాఖ రైల్వే జోన్ వంటి హామీలను ఇచ్చి విస్మరించారని ఆందోళన వ్యక్తం చేశారు. బయ్యారం ఓడరేవు నిర్మాణానికి ఫీజుబిలిటీ లేదని చేతులు దులుపుకున్న మోడీ ప్రభుత్వం అమరావతి రాజధాని నిర్మాణం కూడా ఫీజుబిలిటీకాదనివిశాఖపట్నంలోఏర్పాటు చేసుకోవాలని ఎందుకు చెప్పలేకపోయారని ప్రశ్నించారు.విశాఖపట్నంలో రాజధాని ఏర్పాటు చేసి ఉంటే ఇప్పటికే ఇక్కడ ఐటీ రంగం,సినీపరిశ్రమ ఎంత గానో అభివృద్ధి చెందిఉండేదనివెల్లడించారు.నాటి యూ.పీ.ఏ ప్రభుత్వం లో మన్మోహన్ సింగ్ రాష్ట్రానికి ఐదేళ్లు ప్రత్యేక హెూదా కల్పిస్తామని హామీ ఇస్తే బి.జె.పి సీనియర్ నాయకుడు ఎం. వెంకయ్య నాయుడు ఐదేళ్లు కాదు 10 ఏళ్లు ప్రత్యేక హెూదా ఇవ్వాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. అయితే కేంద్రంలో బి.జె.పి. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రత్యేక హెూదా, విభజన హామీలు, పోలవరం ప్రాజెక్టును విస్మరించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థలం సేకరించకపోవడం కారణంగానే విశాఖ రైల్వే జోను ఏర్పాటు చేయలేదని కేంద్రం వెల్లడించడం కేవలం జగన్ ప్రభుత్వంపై నెపం వేయడం మాత్రమే అని అన్నారు. కేంద్ర ప్రాజెక్టులకు సంబంధించి ఎక్కడ స్థలం కావాలో కేంద్రం సూచిస్తే అక్కడ రాష్ట్రం ప్రభుత్వం ఖచ్చితంగా స్థలం కేటాయించాల్సి ఉంటుందని ఆయన వెల్లడించారు.గత ప్రభుత్వంలోపోలవరం నిర్మాణం విషయంలో చంద్రబాబుప్రభుత్వం ఏ.టీ.ఎంగా వాడుకుందని ఆరోపణలు చేసిన మోడీజగన్ ప్రభుత్వానికి మాత్రం నిధులు కేటాయించ లేదన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని పోరాటం చేసి 33 మంది బలిదానంతో ఏర్పాటు అయిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించడం తగదన్నారు. రాజమండ్రి విచ్చేస్తున్న ప్రధానమంత్రి మోడీ ప్రత్యేక హెూదా, విభజన హామీలు,విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, పోలవరం నిర్మాణం వంటి అంశాలపై స్పష్టత ఇవ్వాలని కోరారు. స్విస్ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని వెలికి తీసి దేశంలో ఒక్కో కుటుంబానికి వారి బ్యాంకు ఖాతాల్లో రూ.15 లక్షల చొప్పున వేస్తామన్న మోదీ ఏ ఒక్కరి బ్యాంక్ ఖాతాలో కూడా ఒక్క రూపాయి వేయలేదని ఆరోపించారు. మోడీ అధికారంలోకి రాగానే 15 లక్షలు రూపాయలు ఖాతాలో వేసి ఉంటే ఇప్పటికే అవిరూ.30లక్షల రూపాయలకు చేరేవని అన్నారు.దేశంలోని ముస్లింలను, క్రైస్తవులను భయాందోళనలకు గురి చేసే విధానాలను విడనాడాలని కోరారు. విలేకరులసమావేశంలో వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీనాయకులుఎల్.వి.ప్రసాద్,డాక్టర్ రాజశేఖర్, రేగుళ్ల బాల శ్రీధర్లు పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీతోనే నియోజకవర్గ అభివృద్ధి



**గొల్లప్రోలు,మేజర్న్యూస్ :** నియోజకవర్గ అభివృద్ధి చెందాలన్నా, పేదలకు సంక్షేమం చెందాలన్నా పిఠాపురం ఎమ్మెల్యేగా వంగా గీతను ప్రజలు ఎన్నుకోవాలని చందుర్తి ప్రజలకు వైయస్సార్ పార్టీ నాయకుడు కోనేటిపెద్దకాపు కోరారు.గొల్లప్రోలుమండలం చెందుర్తిలో ఆదివారం సర్పంచ్ అల్లి పాపా, నూకరాజుల ఇంటి వద్ద నుండి ఉప సర్పంచ్ కోనేటి పెద్ద కాపు ఆధ్వర్యంలో గడపగడపకు వైఎస్ఆర్ ఎన్నికల ప్రచారం చేస్తూ ఉప సర్పంచ్ కోనేటి పెద్దకాపు వైయస్సార్ పార్టీ కార్యకర్తలతో కలిసి పిఠాపురం వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత విశ్వనాథం, కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమంశెట్టి సునీల్కు ఫ్యాన్ గుర్తుపై మీ ఇంట్లో ఉన్న అన్ని ఓట్లను ముద్రించి మోహన్ రెడ్డిపార్టీకిఅఖండ విజయాన్నిచేకూర్చాలని పెద్దకాపుటీంఎన్నికలప్రచారం నిర్వహించారు.

## ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభం

### - పర్యవేక్షించిన పరిశీలకులు, ఆర్వో



**కాకినాడ,మేజర్న్యూస్ :** కాకినాడసిటీ నియోజకవర్గంలో ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది. రానున్న ఎన్నికలకు ఈవీఎంలను సిద్ధం చేసే క్రమంలో భాగంగా బ్యాలెట్ పత్రాలు, అభ్యర్థులకు కేటాయించిన గుర్తులను ఈవీఎంలలో నిక్షిప్తం చేసే కమిషనింగ్ విధానాన్ని స్థానిక మెక్లారిన్ గ్రౌండ్స్ ఆవరణలోని ఓటర్ల సామాగ్రి పంపిణీ కేంద్రంలో చేపట్టారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్.గణేష్, సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే.వెంకటరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా కమిషనింగ్ ప్రక్రియను సజావుగా జరిగేలా అక్కడ విధుల్లో ఉన్న సిబ్బందికి సూచనలు ఇచ్చారు. సాధ్యమైనంత త్వరగా ఈప్రక్రియ పూర్తిచేసేలా అవసరమైన ఆదేశాలు ఇచ్చారు.ఈకార్యక్రమంలో వీరి వెంట డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్లు నాయుడు, పవన్, ఇతర ఎన్నికల అధికారులు ఉన్నారు.

# యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తా

### -టీడీపీ చంద్రబాబు అబద్ధాల పుట్ట
### -కుప్పలు తెప్పలుగా వాగ్దానాలిచ్చి.. ఒక్కటీ చేయడు
### -ఎన్నికల ప్రచారంలో ఎంపీ భరత్



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాజమండ్రి నగరంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పచడమే తన లక్ష్యమని రాజమండ్రి ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ వెల్లడించారు. ఆదివారం నగరంలోని 9వ వార్డు ఏవీ అప్పారావు రోడ్డు జయశ్రీ గార్డెన్స్ 2వ వీధి నుంచి వైట్ హౌస్ ముత్తుట్ ఫైనాన్స్ వరకూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అలాగే స్థానిక 2వ వార్డు ఏవీ అప్పారావు రోడ్డు వైట్ హౌస్ ముత్తూట్ ఫైనాన్స్ ఎదురుగా గల నారాయణపురం వాటర్ ట్యాంకుల వరకూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాధా - రంగా మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షుడు, వైసీపీ నేత వంగవీటి నరేంద్ర కూడా ఈ ఎన్నికల ప్రచారంలో భరత్ విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాజమండ్రి సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్, రాజమండ్రి లోక్సభ వైసీపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ లను ఈవీఎంలో 3వ నెంబర్ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించమని కోరారు. ఎంపీ భరత్ మాట్లాడుతూ నగరంలో రెండు సాఫ్ట్వేర్ కంపెనీలను, పేపర్ మిల్లు వంటి మరో రెండు పరిశ్రమలు తీసుకొచ్చి నగరంలో కనీసం పది వేలమంది నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే తన సంకల్పం అన్నారు.

అభివృద్ధి,సంక్షేమంజగనన్నవల్లనే సాధ్యమన్నా రు. సిటీ ఎమ్మెల్యేగా నన్ను గెలిపిస్తే మీ ఇంటి పెద్ద కొడుకునై మీకు ప్రజాప్రతినిధిగా సేవలందిస్తానను అన్నారు. చంద్రబాబు అబద్ధాల పుట్ట అని, చెప్పేవాటికి చేతలకూ అసలు పొంతనే ఉండదన్నారు. రాజమండ్రిలో వైసీపీ ఎమ్మెల్యే లేకపోవడం వల్ల ఇళ్ళ స్థలాల పంపిణీ, ఇళ్ళ నిర్మాణంలో తీవ్ర జాప్యం జరిగిందన్నారు. టీడీపీ నేతలు అడుగడుగునా ఆటంకాలు సృష్టించడమే ప్రధాన కారణమని చెప్పారు. అదే ఇక్కడ వైసీపీ ఎమ్మెల్యే గెలిస్తే ఈ పాటికి అర్హులైన నిరుపేదల సొంతింటి కల నెరవేరేదన్నారు.మీ అందరి ఆశీస్సులతో సిటీ ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ఇళ్ళ పట్టాలిచ్చినఅందరికీఇళ్ళు నిర్మించి, లబ్ధిదారులు గృహప్రవేశం దగ్గరుండి చేయిస్తాఅన్నారు. ఇంకా ఎవరికైనాఇళ్ళస్థలంరాని నిరుపేదలుంటే వారికీ మంజూరయ్యేలా చేస్తానని మాటిచ్చారు.గత 2014లో టీడీపీ ప్రభుత్వం ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. పచ్చి అబద్ధాలు మాత్రం కోటలు దాటతాయన్నారు. రాజమండ్రి నగరంలో ఎంపీగా నేను చేసిన అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఒక ప్రజాప్రతినిధిగా ఇంతకన్నా ఏమి కావాలన్నారు. నగరంలోఇంకా ఎన్నోఅభివృద్ధిపనులు చేయాల్సినవి ఉన్నాయని, సిటీ ఎమ్మెల్యేగా తనని గెలిపిస్తే రాజమండ్రి రూపురేఖలు మారుస్తానని చెప్పారు.

## నూకాలమ్మ అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, కాండ్రకోట గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారి దర్శనానికి ఆదివారం వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని దర్శించుకున్నారు. భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా దేవస్థానం కార్యనిర్వాహణాధికారి తలాటం వెంకట సూర్యనారాయణ ఆధ్వర్యంలో పలు ఏర్పాట్లు చేశారు. అమ్మవారి దర్శనానికి జిల్లా నలుమూలల నుండే కాకుండా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు మంచినీటి సౌకర్యంతో పాటు, మజ్జిగ పంపిణీ చేశారు. సుమారు రూ.4 లక్షల ఆదాయం అమ్మవార్కి సమకూరినట్లు ఇఓ తెలిపారు. పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో చంటి పిల్లలకు పాలు పంపిణీ చేశారు. కాండ్రకోట పిహెచ్సి వైద్యుల ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మరిడమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు వేసవి దృష్ట్యా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున భక్తుల సౌకర్యార్థం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ మోహనరావు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఎన్.వి.శేఖర్, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్కుమార్, సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఓపెన్ ఛాంపియన్షిప్ సాధించిన నాగబాబు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** 26-04-2024 నుండి 28-04-2024 తేది వరకు సౌమ్య విద్యా విహర్ స్పోర్ట్స్ స్టేడియం బొంబాయి మహా నగరం మహారాష్ట్ర నందు జరిగిన(29 రాష్ట్రములు పాల్గొన్నవి) 43 నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఓపెన్ ఛాంపియన్షిప్ 2024 లో పాల్గొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము కాకినాడ జిల్లా సామర్లకోట నకు చెందిన యాతం నాగబాబు అను 800, మీటర్లు (2వ స్థానం) వెండి పతకం 4-400 మీటర్లు రిలే పందెం నందు (1వ స్థానం) బంగారు పతకం 4-100 మీటర్లు పరుగు పందెం రిలే నందు(2వ స్థానం) వెండి పతకము 3 విభాగాలు నందు పాల్గొని మొత్తం 1బంగారు పతకము %ి%2 వెండి పతకములు మొత్తం 3 పతకములుసాధించితిరి ఈసందర్భంగా సామర్లకోట పట్టణము కమిషనర్ జె రామారావు ఎంపీడీవో శ్యాంసుందర్ , తహశీల్దార్ శ్రీనివాసు నాగబాబు ను అభినందించారు.ప్రస్తుతం నాగబాబు కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నందు జిల్లా మలేరియా విభాగం నందు సబ్ యూనిట్ అధికారిగా పని చేయుచున్నారు.

## అనుమానస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చెయ్యాలి

### -జిల్లా కలెక్టర్ నివాస్



సామర్లకోట, మేజర్న్యూస్ : మే 13 సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న వేళ సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండి అనుమానస్పద వాహనాలను అప్రమత్తంగా తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ నివాస్ ఆదేశించారు. సామర్లకోట మండలం ఉండూరు గ్రామ బ్రిడ్జి వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్టను శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నివాస్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఎన్నికల సమయం కావస్తున్నందున రాత్రింబవళ్లు చిన్న పెద్ద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అనుమానస్పదంగా కనిపించే వాహనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ నివాస్ తెలిపారు. ఈ తనిఖీల్లో సామర్లకోట పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి సురేష్ ఎన్నికల చెక్పోస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూటమి మేనిఫెస్టోను వివరించిన నాయకులు



ధవళేశ్వరం,మేజర్న్యూస్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ధవళేశ్వరం 140 బూత్ కన్వీనర్ యర్రమోతు ధర్మరాజు, బీజేపీ జిల్లా నాయకులు ఒంటెద్దు స్వామి ఆద్వర్యంలో బోట్ ఆఫీసు వీధి, గొల్ల పేట, జీటిపిఎస్ కాలనీ బ్యారేజి వాటర్ ట్యాంక్, పరిసర ప్రాంతాల్లో తెలుగుదేశం, బీజేపీ,జనసేన నాయకులు, ఇంటింటా తిరిగి మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల ఎన్నికల మేనిఫెస్టోలో మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు,ఉచిత బస్సు ప్రయాణం, నెలకు పదిహేను వందల రూపాయలు చెల్లింపు, ప్రతీ విద్యార్థికి పారితోషికం, సామాజిక పింఛను నాలుగు వేలు, వికలాంగులకు ఆరువేలు వంటి సంక్షేమ పథకాలతో పాటు రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వంటి అభివృద్ధి పనులు చేపడుతున్నందున శాసనసభ్యులుగా గోరంట్ల బుచ్చయ్య చౌదరికి, లోక్ సభ సభ్యులు గా దగ్గుబాటి పురంధరేశ్వరి లకు ఓటు వేయాలని కోరారు, బూత్ పరిశీలకులు సతీష్, నీలి కోటేశ్వరరావు, శ్రీపాద శంకర్, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**Format C-1**

**(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)**
**DECLARATION ABOUT CRIMINAL CASES**

**(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of india & Anr.)**

Name and address of candidate : **GOLLAPALLI SURYA RAO, EX-M.L.A., S/o (late) APPA RAO, D.No. 7-28/1, RAVULAPALEM (V), (M), Dr. B.R.AMBEDKAR KONASEEMA DISTRICT**

Name of Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY (YSRCP)**

Name of Election : **GENERAL ELECTION 2024 (APLA)**

Name of Constituency : **45-RAZOLE (SC) Andhra Pradesh**

I, **GOLLAPALLI SURYA RAO** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

**(A) Pending Criminal Cases**

| S. No. | Name of the court | Case No. and dated | Status of case(s) | Section of the Acts Converned & brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | JFCM Razole | Crime No 251/2020 PS Razole | Case is under investigation | **Sec 188, 269, 270, 271 r/w 34 IPC Sec 2,3,4 APEDCRA 2020** Disobedience to an order lawfully promulgated by a public servant, Negligent act likely to spread infection of disease dangerous to life. Malignant behavior which is likely to transmit life-threatening disease infection. |
| 2 | JFCM Razole | Crime No 78/2022 PS Malikipuram | Case is under investigation | **Sec.341, 143, 290 r/w 109 IPC** Unlawful assembly, wrongful restraint and public nuisance |

**(B) Details about cases of conviction for criminal offences**

| S. No. | Name of the court & date(s) of Order(s) | Description of offence(s) Punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| Nil | Nil | Nil | Nil |

In the case of election to Council of States or election to Legislative Council by MLAs mention the election concerned in place of name of constituency.

**Note :** (i) Details should be given separately for each case in separate rows.
(ii) The matter in news papers should be in font size of at least 12

**Sd/- GOLLAPALLI SURYA RAO**
**YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**
**45-RAZOLE**

సూర్య
తూర్పుగోదావరి
సోమవారం
6 మే 2024
3

# వైయస్సార్సీపి తోనే అభివృద్ధి

## - పిల్లి సూర్య ప్రకాష్

**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రామచంద్రపురం మండలం వెంకటాయపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచార ర్యాలీ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ పర్యటించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చి క్రేన్ తో భారీ గజమాల వేసి సూర్య ప్రకాష్ కి ఘన స్వాగతం పలికారు. సూర్య ప్రకాష్ వచ్చే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు ముద్రను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, నాయకులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## కూనవరం మండలంలో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి



**కూనవరం, మేజర్ న్యూస్ :** కూనవరం మండలంలోని అన్ని గ్రామాలలో ఎన్నికల బూత్ కార్యదర్శి ఆధ్వర్యంలో నాగులపల్లి ధనలక్ష్మి విజయం కాంక్షిస్తూ వైసీపీ శ్రేణులు ముమ్మరంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టారు కూనవరం మండల నాయకులు ఆవుల మర్యా దాసు ఆధ్వర్యంలో టేకుల బోరు గ్రామంలో ఆదివారం నాడు ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. కూనవరంలో భరత మూర్తి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకొని వెళ్ళటం అవ్వ తాతల పింఛన్లు చంద్రబాబు కుట్ర చేశాడని ఇంటింటికి ప్రచారం చేయటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# దోపిడీ పాలనకు రోజులు దగ్గర పడ్డాయి

## - మిరియాల శిరీష దేవి, ముువ్వా శ్రీనివాస్

**ఎటపాక,మేజర్న్యూస్ :**ఒకఅవకాశంఇవ్వండి అని చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసినవ్యక్తిజగన్మోహన్రెడ్డిఅని రంపచోడవరం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ముువ్వా శ్రీనివాస్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలో ఎటపాక, పురుషోత్తపట్నం, నెల్లిపాక, మురుమూరు, తోటపల్లి, తదితర గ్రామాల్లో ఆదివారం టీడీపీ మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు ఆధ్వర్యంలో రంపచోడవరం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి పర్యటించారు. దానిలో భాగంగా అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ముువ్వా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎటపాక గ్రామంలో రోడ్ షో నిర్వహించడం జరిగింది. అడుగడుగునా ప్రజలు పూలమాలతో ఘన స్వాగతం పలికారు. మహిళలు హరతులు ఇస్తూ ఆశీర్వదించారు.అఖండవిజయంతో గెలుపొందాలని ఆకాంక్షించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని తెలుపుతూ రూపొందించిన కరపత్రాలు ప్రజలకు అందిస్తూ ఓట్ల అభ్యర్థించారు.



ఈ రోడు షో కి బీజేపీ, జనసేన, టీడీపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల అనంతరం అరాచక పాలన అంతం అవుతుంది అని,గడిచినఈ ఐదు సంవత్సరాల కాలం లో రోడ్డు మరమ్మత్తులు కానీ, విధి దీపాలు కానీ, మౌలిక వసతులు కూడా లేవని, ప్రజలు ఓటు ద్వారా వైసీపీ పార్టీకి బుద్ధి చెప్తారని ఆమె అన్నారు. ఒక అవకాశం ఇస్తే రంపచోడవరం నియోజకవర్గం అభివృద్ధి కోసం, ముఖ్యంగా ముంపు మండల ప్రజల కోసం పని చేస్తా అని ఆమె అన్నారు. అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ముువ్వా శ్రీనివాస్ మాట్లాడుతు కూటమి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోతో జగన్ఇక సర్దుకోవాల్సిందే అని, పేదల కోసం పని చేసే పార్టీ టీడీపీ పార్టీ అని, వైసీపీ చేతకాని పాలనలో ప్రజలు అవస్థలు పడుతున్నారు అని, చంద్రబాబుని ముఖ్యమంత్రినిచేసి నవ్యంధ్రప్రదేశ్ని పునర్నించుకుందాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ గోడేటి రవి కుమార్, ఎటపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు పసుపులేటి రాంబాబు, అనుగోజ్ మురళి, తుర్రం సూర్యం, ఊకె ముత్తయ్య, బండారి భద్రం, సూరిశెట్టి సత్యనారాయణ, రమేష్, సామ్య, సీతారాములు, రవి నాయక్, ముువ్వా రాము,కోడి కాంతారావు, శ్రీరామ్మూర్తి, ధరబాబు,దేగలనరసింహారావు, సుకురామ్, సత్యనారాయణ (ఆర్ఎంపి) గుమ్మడి నరసింహారావు పాల్గొన్నారు.

## 42 మంది 'హెూమ్ఓటింగ్'

### - సజావుగా ప్రక్రియ పూర్తి





**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటీ నియోజకవర్గంలో హెూమ్ ఓటింగ్ ప్రక్రియ ఆదివారం సజావుగా పూర్తయింది. 86 ఏళ్ల వృద్ధులు, దివ్యాంగుల కోసం ఆదివారం ఇంటి వద్దకే ఓటు వేసే అవకాశం కల్పించారు. ఈ ప్రక్రియ క్రింద కాకినాడ సిటీ నియోజకవర్గంలో 43 మందిని గుర్తించారు. వీరిలో ఆదివారం 42 మంది హెూమ్ ఓటింగ్ ప్రక్రియను సద్వినియోగం చేసుకున్నారు. ఒకరు మాత్రం ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడంతో హెూమ్ ఓటింగ్ లో పాల్గొనలేక పోయారు. సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె వెంకటరావు పర్యవేక్షణలో ఐదుగురు రూట్ ఆఫీసర్లు హెూమ్ వోటింగ్ ప్రక్రియను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఏఆర్ఓ చల్లనదొర, ఇతర ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

## బిఎల్ఓల ద్వారా ఓటర్ స్లిప్ల పంపిణీ - కమీషనర్ పద్మావతి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పెద్దాపురం పురపాలక సంఘంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మే13న జరగబోయే ఎన్నికలకు ఓటర్ స్లిప్ల పంపిణీ కార్యక్రమం శరవేగంగా కొనసాగుతుందని, మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి తెలిపారు. ప్రతీ ఇంటికి బిఎల్ఓలు వెళ్ళి ఓటర్స్లిప్లు పంపిణీ చేస్తున్నారని ఓటర్ స్లిప్లు అందజేయడంతో పాటు వారి ఓటు ఏ పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉన్నాయో బిఎల్ఓలు తెలియజేయడం జరుగుతుందని కమీషనర్ తెలిపారు. పురపాలక సంఘ పరిధిలో 41,277 మంది ఓటర్లు కలరని, ఇప్పటివరకు 70శాతం ఓటర్లకు ఓటర్ స్లిప్లు పంపిణీ చేయడం జరిగిందని త్వరలో వందశాతం ఓటర్స్లిప్ల పంపిణీ చేయాలని సంబంధిత బిఎల్ఓలకు సూచించినట్లు కమీషనర్ తెలిపారు.

## ఆంధ్ర రాష్ట్ర ప్రజల బంగారు భవిష్యత్తు కోసం బాబును మళ్లీ రప్పిద్దాం- కొండబాబు




**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించి, సంపద సృష్టించి ఆ సంపదను ప్రజలకు పంచే సమోన్నత లక్ష్యం కలిగిన ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కాకినాడ నగర ప్రజలు తోడుగా నిలవాలని కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి వనమాడి కొండబాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం కొండబాబు స్థానిక 37వ డివిజన్ నందు పర్యటించి తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు వివరిస్తూ ఓటును అభ్యర్థించారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ల్యాండ్, శాండ్, వైన్, మైన్ లాంటి విధానాలతో రాష్ట్రాన్ని ప్రజల సంపదను జగన్ రెడ్డి దోచుకోగా, జగన్ రెడ్డి బినామీ ద్వారంపూడి కాకినాడ నగర ప్రజల కష్టార్జితాన్ని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రకృతి వనరులను కొల్లగొడుతూ వేల కోట్లు దోచుకున్నాడని, ప్రజల సంపదను పెంచి ప్రజలకు అండగా నిలిచి సంక్షేమ పథకాలు అందించే ఏకైక నాయకుడు విజనరీ లీడర్ చంద్రబాబు అని, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి సంతకంతో డీఎస్సీ నిర్వహించి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి తొలి వంద రోజుల్లోనే గంజాయి, డ్రగ్స్, కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపి యువతను రక్షించడం జరుగుతుందని, నియోజకవర్గంలో నెలకొన్న ప్రతి సమస్యనీ పరిష్కరించి సామాన్యులకు అండగా నిలుచి నియోజకవర్గంలో భూ కబ్జాలు అరికట్టి, తాగు సాగునీటి సమస్యలు పరిష్కరించే బాధ్యత నేను తీసుకుంటానని కొండబాబు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మల్లాడి గంగాధరం, మల్లాడి నూకేష్ ఎస్కే రహీమ్, బలసాడి శ్రీను, పాలెపు ధర్మారావు, మల్లాడి నాగరాజు, రేవు సురేష్, మాతా చిన్ని, పోతాబత్తుల రాంబాబు, లంకే ధర్మారావు, పినపోతు సత్తిబాబు, జనసేన నాయకులు సంగిశెట్టి అశోక్, యాళ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్రేయపురంలో గాదిరాజు టీడీపీలో చేరిక

### - పార్టీ కండువాకప్పి టీడీపీలోకి ఆహ్వానించిన బండారు



ఆత్రేయపురం,మేజర్న్యూస్ : ఆదివారం మండల టిడిపిపార్టీ అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, రామ్ బద్రిరాజు సోదరుల సమక్షంలో నియోజకవర్గంలోని ఆత్రేయపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు గాదిరాజు వరప్రసాద్ రాజు, గాదిరాజు భరద్వాజ్ వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జాతీయ అధ్యక్షులు చంద్రబాబు పరిపాలనా దక్షతపైన, నియోజకవర్గలో నాపైన నమ్మకంతో పార్టీలో చేరినవారికి సముచిత స్థానం కల్పిస్తామని, రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వం రావాలి అని, దానికి అనుగుణంగా నాయకులు కార్యకర్తలు కృషిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వేగ్నేశ్న ప్రసాదరాజు, దండు సుబ్బరాజు,ముదునూరి సుబ్బరాజు, రామభద్రరాజు శ్రీనివాసరాజు, సాగి చక్రవర్తి వర్మ తదితరులు ఉన్నారు.

## పిఠాపురం వైస్సార్సీపీకి మద్దతుగా ఎన్నారైల బృందం

### - పిఠాపురం పట్టణంలో ప్రచారం నిర్వహించిన ఎన్నారైలు



**పిఠాపురం, మేజర్న్యూస్ :** వైఎస్ఆర్ సీపీకి మద్దతుగా ఎన్నారై ఐటి వింగ్ ఆధ్వర్యంలో పిఠాపురం పట్టణంలో పలు ప్రాంతాల్లో ఎన్నారైల బృందం ప్రచారం నిర్వహించారు. స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి ఐటీ వింగ్ మేడపాటి వెంకట్ మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి మరొకసారి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. కరోనా వంటి విపత్కర పరిస్థితిలలో ప్రపంచం అల్లాడుతున్న వేళ రాష్ట్రంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి అద్భుతమైన పాలన అందించారని, నాడు నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చి ఇంగ్లీష్ మీడియం ద్వారా పేద పిల్లల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని, అనేక ప్రజా సంక్షేమ ప్రజాకర్షణ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని అన్నారు.

ప్రతిపక్షాల ఆరోపిస్తున్నట్టుగా రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయింది అన్నది అబద్ధమని, కేంద్ర గణాంకాలు చూసి మాట్లాడాలని హితవు పలికారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి ప్రజా సంక్షేమ పాలన అందించిన జగన్ మోహన్ రెడ్డి మరొక్కసారి ఈ రాష్ట్రానికి మరొక్కసారి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత అల్లుడు సురేష్, వైస్సార్సీపీ ఐటీ వింగ్ ఎన్నారైలు యల్లా ప్రగడ కార్తీక్, కె. వీర ప్రతాప్ రెడ్డి, సురేందర్ రెడ్డి, కిషోర్, యశ్వంత్ రెడ్డి, కామెష్, బ్రహ్మారెడ్డి, నానాజీ, వైసీపీ శంకర్, మాకినీడి శేషుకుమారి తదితరులు పాల్గొన్నారు.

## నా రాజకీయ ప్రస్థానంలో మల్లిశాల నాకెప్పుడూ అండగా ఉంది

### -జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామంలో జగ్గంపేట నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ ఆదివారం ఉదయం చైతన్య రథంపై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పూల వర్షంతో జననీరాజనాలతో మహిళల మంగళ హారతులతో గ్రామమంతా ఎన్నికల ప్రచారం నిర్వహించి సైకిల్ గుర్తుపైన గాజు గ్లాస్ గుర్తుపైన ఓట్లు వేయాలని అభ్యర్థిస్తూ పర్యటించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ నా రాజకీయ ప్రస్థానం 1981 లో ప్రారంభమైందని అప్పటినుంచి మల్లిసాల గ్రామంలో అందరూ అండగా నిలబడి మొన్న ఎన్నికల్లో మాత్రం నాకు దూరమయ్యారని మళ్ళీ ఇప్పుడు గ్రామంలో పర్యటిస్తుంటే ప్రతి ఒక్కరి మోములో చిరునవ్వుతో ఆప్యాయంతో స్వాగతం పలికిన తీర్చిస్తుంటే మళ్ళీ పునర్ వైభవం తిరిగి వచ్చిందని చాలా ఆనందంగా ఉందని అన్నారు. గ్రామంలో అన్ని సమస్యలు తీర్చి డ్రైనేజీ ఏర్పాటు చేసి కుటమి ప్రభుత్వం అందించే సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలందరికీ మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పైడిపాల సూరిబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, సియాధుల పెద్దకాపు, కానవరెడ్డి రామకృష్ణ, ముంద్రు ఎర్రబాబు, పైడిపాల సత్తిబాబు, పల్లికొండ భద్రం, సేవా వెంకన్న బాబు, తోగరు యేసు బాబు, తొట్టి పూడి నాగేశ్వరరావు, ఇంజ రపు దుర్గ, ముత్తా రాజబాబు, గుమ్మలఅనంతలక్ష్మి, మల్లిశాల గ్రామ టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి.. సంక్షేమాన్ని కాపాడండి

-మంత్రి చెల్లుబోయిన వేణు పిలుపు

-ధవళేశ్వరం ఉప్పర కాలనీలో ముమ్మర ప్రచారం

-ధవళేశ్వరం వడ్డేర కాలనీలో జోరుగా ప్రచారం



**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి సంక్షేమాన్ని కాపాడుకోవాలని మంత్రి మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ అన్నారు. రాజమండ్రి రూరల్ మండలం ధవళేశ్వరం గ్రామంలోని వడ్డేర కాలనీలో ఆదివారం ఆయన స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాలనీలోని ఇంటింటికి వెళ్లి సమస్యలు ఆడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు అన్ని పరిష్కరిస్తామని మంత్రి వేణు వారికి భరోసా ఇచ్చారు. ప్రభుత్వ పరంగా రావాల్సిన నిధులు మంజూరు చేయించి వారి ఉన్నతికి కృషి చేస్తామన్నారు. అర్హులైన పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి... ప్రతి కుటుంబానికి జగన్ పాలనలో లబ్ధి చేకూరిందని అన్నారు. ఒకవైపు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే మరోవైపు రాష్ట్ర అభివృద్ధికి జగన్మోహన్ రెడ్డి కృషి చేశారని పేర్కొన్నారు. గత పాలకులు ప్రజలను మాయమాటలతో మోసం చేస్తే జగన్మోహన్ రెడ్డి మాటలు చెప్పకుండానే చేతల రూపంలో ప్రజల అవసరాలు తీర్చారని పేర్కొన్నారు. అటువంటి నాయకుడిని మరో మారు ముఖ్యమంత్రిని చేసుకుంటే మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు మన రాష్ట్రాన్ని దేశంలోనే కాకుండా ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలబెడతారని అన్నారు. దానికోసం ప్రజలంతా చేయవలసిందల్లా త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి తనను ఎమ్మెల్యే చేయడం ద్వారా జగన్ ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ యేయర్ బాక్కు ప్రసాద్,వర్రే రమేష్,కొత్తపల్లి శివాజీ,దేవులపల్లి సరితా, ఎల్ వి ప్రసాద్, అమ్ములు,చప్పిడి జ్యోతి,కడలి రాంబాబు, వడ్డేర సంఘం అధ్యక్షులు వెంకన్న మరియు సంఘ నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మోదీ బహిరంగ సభను విజయవంతం చేయండి

### -నల్లమిల్లి



**అనపర్తి, మేజర్ న్యూస్ :** రాజమహేంద్రవరంలో జరగబోయే ప్రధానమంత్రి మోది ఎన్నికల ప్రచార సభను విజయవంతం చేయాలని అనపర్తి ఎన్డీఏ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మోడీ బహిరంగ సభకు ఏ విధంగా తరలి వెళ్ళాలి అనే దానిపై అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సమావేశమై నిర్వహించారు. ఈ సమావేశంలో రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల్లో రాజమహేంద్రవరం వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోది ఎన్నికల ప్రచార సభ ను విజయవంతం చేయాలనీ, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి, దేశంలో బిజెపి గెలవబోతోందని నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి అన్నారు. రాజమహేంద్రవరం పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా దగ్గుబాటి పురందేశ్వరి,అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా నేను విజయం సాధిస్తామని ఆయన దీమా వ్యక్తం చేసారు. రేపటి మోదీ బహిరంగ సభకు నియోజకవర్గం నుండి బీజేపీ, టీడీపి, జన సేన నాయకులు, కార్యకర్తలు అశేషంగా పాల్గొని విజయవంతం చేయాలనీ అన్నారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారం చేపట్టనుందని, నరేంద్ర మోదీ మూడవ సారి ప్రధాన మంత్రి కాబోతున్నారు అని తెలిపారు. ఈ సమావేశంలో అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

# మాచవరంలో ఎన్డీఏ అభ్యర్థుల ఎన్నికల ప్రచారం...

## - ఎన్డీఏకు మద్దతుగా నిలవాలని ప్రజలను కోరిన అభ్యర్థులు




**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** అంబాజీపేట మండలంలోని మాచవరం గ్రామంలో ఎన్డీఏ కూటమి అమలాపురం పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్, పి. గన్నవరం అసెంబ్లీ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఎన్డీఏ కూటమి ఎన్నికల మ్యానిఫెస్టోలోని అంశాలను కరపత్రాల పంపిణీ ద్వారా ప్రజలకు వివరించారు. అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పట్టారు. పలుచోట్ల అభ్యర్థులు ఇద్దరు దేవాలయాలను దర్శించుకోవడంతోపాటు భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్డీఏ అభ్యర్థుల ఎన్నికల ప్రచారంలో జనసేన పార్టీ స్టార్ క్యాంపెనర్ ప్రముఖ డాన్స్ మాస్టర్ జానీ మాస్టర్, తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ నాయకులు సంపత్ నాయక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా వారిద్దరు ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబాజీపేటలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకొని ఆర్యవైశ్య సంఘం సభ్యులతో అభ్యర్థులు ఇద్దరు తమను గెలిపించాలని కోరారు. అదేవిధంగా మాచవరం గ్రామంలో బొంతు పెదబాబు స్వగృహంలో పలువురు బిసిలు తెలుగుదేశం పార్టీలో చేరగా అసెంబ్లీ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ, పి గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సహా సమన్వయకర్త నామన రాంబాబుతో కలిసి వారికి కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. అందరు ఉమ్మడి అభ్యర్దిల గెలుపుకు కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాచవరం గ్రామ సర్పంచ్ నాగాబత్తుల శాంతికుమారి సుబ్బారావు, పి. గన్నవరం ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, ఉమ్మడి తూ.గో.జిల్లా జనసేనపార్టీ ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, దొమ్మేటి సాయి కృష్ణ, గణపతి వీరరాఘవులు, బొంతు పెదబాబు, మైపాల తాతాజీ, కొర్లపాటి గోపి, గూడాల ఫణి, దొమ్మటి శ్యామ్, పితాని రామకృష్ణ, వాసంశెట్టి చినబాబు వరలక్ష్మి, మాజీ సర్పంచ్ సుంకర సత్యవేణి బాలాజీ, మట్టపర్తి శ్రీ వెంకటేశ్వరరావు, రవణం రాము, అరిగెల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.